
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 1 డిసెంబర్ 2024

## మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన



-డిసెంబర్ 1న ఖమ్మం, కల్లూరు లో ప్రైవేటు కార్యక్రమాలకు హాజరు

-డిసెంబర్ 2న రఘునాధపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు

# ఊళ్లలో కొనడం.. సీసీఐలో అమ్మడం..

సాక్షాత్తూ రైతుతో సంతకం చేయించి మరీ సొమ్ము చేసుకుంటున్న దళారులు

ఊరిలో రైతు పంటను కొని.. తిరిగి అతడి పేరిటే సీసీఐలో విక్రయం

ఇందుకోసం ఏకంగా రైతుల పాస్‌బుక్‌లు, బ్యాంక్ ఖాతాల వినియోగం



**ఖమ్మం**

ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఏడాదంతా రెక్కలు ముక్కలు చేసుకుంటున్న అన్నదాతలు.. అడుగడుగునా వంచనకు గురవుతున్నారు. కాయకష్టం చేసి వారు పండించిన పంటను గ్రామాల్లో వారి వద్ద తక్కువ ధరకు కొంటున్న దళారులు.. చివరికి వారి పేరిటే సీసీఐలో మద్దతు ధరకు విక్రయిస్తూ లాభపడుతున్న దృశ్యాలు జిల్లాలో పుష్కలంగా కన్పిస్తున్నాయి. ఇందుకోసం సాక్షాత్తూ రైతులనే సీసీఐ కేంద్రాలకు తీసుకెళుతుండడం, వారితోనే అక్కడ సంతకాలు పెట్టిస్తుండడం, వారి పేరునే ఆన్‌లైన్‌లో చేయిస్తుండడం, ఆఖరికి పట్టా పాస్‌బుక్కులు, బ్యాంకు ఖాతాలను కూడా వారివే వినియోగిస్తుండడం వంటివి ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. దీంతో కర్షకుల కష్టాన్ని దళారులు దోచుకుంటున్నట్లు అవుతోంది. దళారులు తీసుకెళ్లి తమతో సంతకాలు పెట్టిస్తున్నా తమ పంటనే వారు విక్రయించుకుంటూ శ్రమలేని ప్రతిఫలాలు గడిస్తున్నారన్న విషయం తెలియని స్థితిలో రైతులు ఉండడం మరింత దయనీయం. రైతులు తీసుకొచ్చిన పత్తిని కొనేందుకు తేమ పేరుతో తంటాలు పెడుతున్న - మిగతా 3లో

## ఉత్సాహంగా గ్లోబల్ రెయిన్ బో పిక్నిక్



కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ శివారులోని మామిడి తోటలో వనసమారాధన ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ

## సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలి

ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చెసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ



# ఊళ్లలో కొనడం.. సీసీఐలో అమ్మడం..

-మొదటిపేజీ తరువాయి
సీసీఐ అధికారులు.. దళారులు తెస్తున్న అదే రైతుల పంటను కొనుగోలు చేస్తుండడం వెనుక ఏమి మర్మం ఉందో వారే చెప్పాలి.
పత్తి రైతులకు మంచి ధర అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భారత పత్తి సంస్థ (సీసీఐ)ను ఏర్పాటుచేసింది. ఇది జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి దాని ద్వారా రైతుల నుంచి పత్తిని కొనుగోలు చేస్తుంది. రైతులకు ప్రభుత్వ మద్దతు ధర అందిస్తుంది. అయితే ఈ కొనుగోళ్లలో పారదర్శకత కోసం అధికారులు అనేక పద్ధతులను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయినా దళారులు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో రైతులను చిత్తు చేస్తూనే ఉన్నారు. అయితే సీసీఐ సహా ఇతర మార్కెట్ కమిటీ సిబ్బంది దళారులకు దాసోహమవుతూ అన్నదాతలను అరిగోస పెడుతున్నారు. అన్నదాతలకు ఆసరాగా ఉండి, దళారుల ఆట కట్టించాల్సిన సిబ్బందే.. దళారుల కొమ్ము కాయవడంతో విధిలేని పరిస్థితిలో రైతులు తలవంచుకోవాల్సి వస్తోంది. ఈ వానకాలంలో పత్తి రైతులు సాగు చేసిన పంటకు మద్దతు ధర ఇచ్చి వారికి ఆర్థిక పరిపుష్టి అందించేందుకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీసీఐ అధికారులు ఎనిమిది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. అందులో భాగంగానే ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడు, మద్దులపల్లి, పొన్నెకల్లు గ్రామాల పరిధిలోని జిన్నింగ్ మిల్లుల వద్ద సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతుల పంట కొనుగోళ్లు చేపడుతున్నారు.
అయితే సీజన్ ఆరంభంలో తేమ శాతం ఎక్కువగా నమోదు కాకపోవడంతో ఆశించిన మేర క్రయవిక్రయాలు సాగలేదు. గడిచిన వారం రోజుల నుంచి పంట పూర్తిగా ఆరడంతో సీసీఐ కేంద్రాలకు వచ్చిన దాదాపు అన్ని వాహనాల్లోని పత్తి తేమ శాతం ఒకే విధంగా నమోదవుతోంది. సరిగ్గా ఇదే అదునుగా భావించిన దళారులు.. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తమ దందాకు పదునుపెట్టారు.
కొణిజర్ల, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, ముదిగొండ తదిరత మండలాల్లో కౌంటర్లు పెట్టి రైతుల వద్ద క్వింటాకు రూ.6,000 నుంచి రూ.6,400 చొప్పున వెచ్చించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. అక్కడ కొనుగోలు చేసిన పంటను సీసీఐకి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరికీ, ఎక్కడా అనుమానం రాకుండా తమ వ్యూహాలకు పదను పెడుతున్నారు.
ఊళ్లలో కొనడం.. సీసీఐలో అమ్మడం..
'వడ్డించే వాడు మనవాడైతే..' అనే సామెతలా ఉంది సీసీఐ కేంద్రాల్లో దళారుల తీరు. అతివృష్టి, చీడపీడల కారణంగా ఇప్పటికే దిగుబడులు గణనీయంగా తగ్గి అన్నదాతలు గోస పడుతున్నారు. ఇలాంటి తరుణంలో అన్నింటినీ తట్టుకొని చేతికొచ్చిన పంటను రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకొస్తే అక్కడ వారిని దళారులు దగా చేస్తున్నారు. గ్రామాల్లో రైతుల వద్ద పంటను కొనుగోలు చేస్తున్న దళారుల్లోని కొందరు అడ్తీవ్యాపారులు కూడా ఈ దందా చేస్తున్నారు.

రఘునాథపాలెం, ఖమ్మం రూరల్, కొణిజర్ల మండలాలకు చెందిన కమీషన్ వ్యాపారులు ఊళ్లలో తాము అప్పులిచ్చిన రైతుల వద్ద పంటను కొనుగోలు చేస్తున్నారు. ఆ పంటను అక్కడి నుంచి నేరుగా సీసీఐ కేంద్రాలకు తరలిస్తున్నారు. పై పెచ్చు.. పంటను కొనుగోలు చేసిన తరువాత అదే రైతులను సీసీఐ కేంద్రాల వద్దకు తీసుకెళ్లి సీసీఐ నిబంధనల ప్రకారం వారితో సంతకాలు చేయిస్తున్నారు. రైతులు రాని పక్షంలో వచ్చిన రైతులతోనే అనేక ఫొటోలు తీయించి సీసీఐ సైట్‌లో అప్‌లోడ్ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. సీసీఐ సెంటర్ల వద్ద ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సిబ్బంది రైతులతో రకరకాలుగా వేశాలు వేయించి పంటను పాస్ చేయించడం విశేషం.

# రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

**సిద్దిపేట :** మత్తు పదార్థాల వినియోగ నిషేధం పై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తెలిపారు.
శనివారం ఐడిఓసి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రహదారుల వెంట స్పీడ్ బ్రేకర్లు, చెట్ల పొదలు లేకుండా తొలగించాలని, ఇంకా తొలగించవలసినవి ఉన్నట్లు గుర్తించినట్లయితే వారంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు, రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం వంటివి జరగకుండా ఆర్టీసీ, పోలింస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో నిర్వహించే బెల్ట్ షాపుల పై చర్యలు




తీసుకోవాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ బి.మనోహర్, ఎసిపి మధు, జిల్లా వైద్యాధికారి డా పల్వన్ కుమార్, ఎన్.హెచ్. డీఈఈ డి. అన్నయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, ఇతర పోలీస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిందే..

### ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి

### బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్

**హైదరాబాద్ :** బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల సుదీర్ఘ కాలంలో రెడ్లు, కమ్మలు, వెలమలు రాజ్యమేలారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదని, పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు. జాతీయ పార్టీల నుంచి ప్రాంతీయ పార్టీల అగ్రనేతల వరకూ తమ, తమ పార్టీలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు.. బీసీలను వాడుకుంటున్నారని...ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే రెడ్డి, కమ్మ, వెలమలకు అధికారం కట్టబెడుతున్నారన్నారు. అగ్ర కులస్తులకు కీలక పదవులు అప్పగించి బీసీలను విస్మరిస్తున్నారని రాజేందర్ ముదిరాజ్ విమర్శించారు. ఇలాంటి రాచరికపు వ్యవస్థను రూపుమాపేందుకు జనాభాలో 60శాతంపైగా ఉన్న బీసీలకు సీఎం పదవి దక్కాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, రాజకీయ రిజర్వేషన్లు కల్పించే వరకు దేశవ్యాప్తంగా బీసీల అందరిని ఏకతాటి మీకు తీసుకొస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కరీంనగర్ కమిషనరేట్‌కి 349 నూతన కానిస్టేబుళ్ల కేటాయింపు

### విధుల్లో చేరిన నూతన కానిస్టేబుళ్లు

**కరీంనగర్ :** ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయింపు.విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి బ్రీఫింగ్ నిర్వహించారు.. కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు- 150 మంది మహిళలు - 86 కాగా , మరియు ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు- 95 మంది మహిళలు - 18 మంది కేటాయించ బడ్డారని కరీంనగర్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరేందుకు శనివారంనాడు కమిషనరేట్ లో హాజరయ్యారు. కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ లో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో, ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాలన్నారు. క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమిషనర్ తెలిపారు. శనివారం సాయంత్రంలోగా విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏ వో ముని రామయ్య, ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐలు రజినీకాంత్, జానీమియా కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను అదేశించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, ఆదివారం జరుగనున్న ప్రజా పాలన విజయోత్సవ వేడుక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీ కరణ తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

## వినుకొండ కృష్ణ కు మట్టా పరామర్శ



సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని సదాశివునిపేటకు చెందిన, వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు అవగా,విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,గద్ర సారధి రెడ్డి,రఫీ,కమల్ పాషా తదితరులున్నారు.

## కార్తీక బహుళ అమావాస్య సందర్బంగా గోశాలకు దాణా వితరణ కార్యక్రమం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల కీ కార్తీక మాస బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, మొక్కజొన్నల వ్యాపారులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యులు మరియు స్నేహితుల ద్వారా సేకరించిన రూ.62,000/-ల విలువ గల గో దాణాను శ్రీ స్తంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, సోమారపు సుధీర్ కుమార్, బజ్జూరి రమణారెడ్డి దంపతులు, చల్లా రమేష్, సోమిశెట్టి లక్ష్మీ నారాయణ, మోతుకూరి భద్రయ్య, సుంకర యెల్లారావు, గోదేశి రమణ, అర్వపల్లి రామకృష్ణ తదితర పెద్దలు, సేవా సభ్యులు పాల్గొనగా, గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ, కేసా హనుమంతరావు దాతలందరకు ధన్యవాదములు, ప్రస్తుతం గోశాలలో పలు అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ వాటి అభివృద్ధికి నగర ప్రజలు, గోభక్తులు సహకరించాలని కోరుతూ, గోప్రేమికులకు, భక్తులకు, దాతలందరకు ప్రసాదములు వితరణ చేసినారు.

# మాలల సింహ గర్జన సభకు భారీగా తరలింపు

**-15 బస్సుల్లో తరలి వెళ్ళనున్న మాలలు**

ప్రజా జ్యోతి మధిర



హైదరాబాద్ జింఖానా గ్రామంలో డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జనకు మధిర మండలం నుండి 15 బస్సుల్లో మాలలు తరలి వెళ్తున్నట్టు మాల మహానాడు డివిజన్ కన్వీనర్ నల్లపు శేఖర్ పట్టణ కన్వీనర్ బుల్లెద్దు రాజేందర్, నీలం రమేష్, జూపిడి వెంకటేశ్వరరావు, గండమల ప్రసాద్, కౌన్సిలర్ మేడికొండ కిరణ్ కళ్యాణ్, సోమ రవికాంత్, గొర్రెమొచ్చు రమేష్, వేల్పుల శివ , తుమ్మల జీవన్ , గొర్రెముచ్చు బాలస్వామి మాల , తెలిపారు. శనివారం మధిర పట్టణంలో హలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహ గర్జన సభకు తరలి వెళ్ళేందుకు ఇప్పటికే ఆర్టీసీ బస్సులను బుక్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వందల సంఖ్యలో మాలలు కార్లలో రైలులో తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని వారు తెలిపారు. మాలల సింహ గర్జన విజయవంతం కోసం గత పది రోజులుగా మండలంలో విస్తృతంగా పర్యటించి మాలల్లో చైతన్యం తీసుకువచ్చి సింహ గర్జన సభకు తరలి ఏ విధంగా కృషిచేసిన మాల మేధావులకు, వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాల నాయకులకు, మాల ఉద్యోగులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాలలు ఏ కులానికి వ్యతిరేకం కాదని, మాలల హక్కుల సాధించేందుకు, మాలల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో మాలల జనాభా అధికంగా ఉన్నా కొన్ని వర్గాలు వారు తక్కువగా ఉన్నట్లు చూపించడాన్ని వారు తప్పు పట్టారు. డిసెంబరు ఒకటన్న సింహగర్జన వచ్చే ప్రతి వాహనానికి బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు.

## గణిత టాలెంట్ టెస్ట్ లో మొదటి బహుమతిని సాధించిన జడ్.పి.హెచ్.ఎస్ మహదేవపురం విద్యార్థి పస్తం బాలాజి

**-తెలుగు మీడియం విభాగంలో డిసెంబర్ నెల 11న,జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కి ఎంపిక**
**-అభినందనలు తెలియజేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి






తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిన్న జరిగిన లిమధిర మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ,తరగతి విద్యార్థి పస్తం బాలాజి ప్రథమ బహుమతిని సాధించి, లిడిసెంబర్ నెల 11వ తేదీన ఖమ్మంలో జరిగే జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యాడు. మండల స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించిన విద్యార్థి పస్తం బాలాజీని ఈరోజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసింది. జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అభినందనలు తెలిపిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సాధు సమాధానం, ఉపాధ్యాయులు టి. సుబ్బారావు, పోలే. సుధాకర్, ఎం కృష్ణవేణి, ఏ. వినోద్ రావు, వి. రాములు,కె. వేణుగోపాలరావు తదితరులు ఉన్నారు.

## దుమ్ము కాలుష్యంతో అనారోగ్యం రొంపిమల్ల గ్రామ ప్రజలు

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర



మండలంలోని రొంపి మల్లారం మల్లారం సిరిపురం మరియు ఇతర గ్రామాలలో భారీ వాహనాలు ద్వారా మట్టి కంకరు పెద్ద ఎత్తున తోలకం చేపట్టడం వల్ల స్థానికంగా రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి వాహనాల రాకపోకలు కారణాల రీత్యా పెద్ద ఎత్తున దుమ్ము ధూళి గ్రామాలలోని ఇళ్లలోకి మనుషుల మీదకు చెట్ల మీదకు పడుతుంది దీనివల్ల ఇప్పటికే పలువురు శ్వాసకోశ ఊపిరితిత్తులు సమస్య ఉబ్బసం ఆయాసం వంటి సమస్యలకు గురై ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం వైపు నుండి గాని సంబంధిత కాంట్రాక్టర్ల వైపు నుండి గాని ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం గానీ ప్రజలను అప్రమత్తం చేయడం గానీ ఏ చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలియజేశారు. కేవలం ఒకసారి నీళ్లు చల్లి చేతులు దులుపుకోవడం వాహనాలు వేగంగా వెళ్లడం రోడ్డు ఇబ్బందికరంగా ఉండడం ఈ రోడ్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ద్విచక్ర వాహనదారులకు ఆటోవాలాకు కార్లలో ప్రయాణం చేసే వారికి తీవ్రమైన ఇబ్బంది ఎదురవుతుంది. కాబట్టి వెంటనే రోడ్డు ఏర్పాటు చేయాలని పరిమితి మించిన వాహనాలు ఈ రోడ్లో నడవవద్దని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. రొంపిమల్ల గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం పార్టీ బృందం పరిశీలించింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ రొంపి మల్ల గ్రామ సిపిఎం కార్యదర్శి కాలసాని కృష్ణ పుల్లయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు

## రైతులకు నాలుగో విడత రుణమాఫీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లాలోని (17852) మంది రైతులకు నాల్గో విడత ఋణ మాఫీ కై రూ. 154,03,20242=00 (అక్షరాల నూట యాభై నాలుగు కోట్ల మూడు లక్షల ఇరవై వేల రెండు వందల నలభై రెండు) రూపాయలు విడుదల చేయడం జరిగినది. ఈ రైతు ఋణ మాఫీ నిధులు రైతుల ఖాతాలో నేరుగా జమచేయడంతో రైతులు రుణ విముక్తులవుతారన్నారు. కావున జిల్లాలోని రైతులు సంబందిత బ్యాంక్ లను సంప్రదించి మీ యొక్క రైతు ఋణ మాఫీ వివరాలు పొందగలరని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి . పుల్లయ్య తెలిపారు.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరూ.. భాధ్యతతో పనిచేయాలి

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**






ఖమ్మం జిల్లాకు ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం కమిషనరేట్ కు రిపోర్ట్ చేసిన159 మంది సివిల్ ,ఏఆర్ ట్రైనీ కానిస్టేబుళ్లతో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిని ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ....విద్యవంతులైన మీరందరూ చక్కని నిర్ణయంతో పోలీస్ శాఖ ను ఎంచుకొని సేవ చేసేందుకు పోలీస్ ఉద్యోగం చేరి తొమ్మిది నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని.. విధుల్లో చేరుతున్న కానిస్టేబుళ్లకు ముందుగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రస్తుత పరిస్థితులలో అనేక సవాల్ పోలీసుల ముందు వున్నాయని గతంలో కంటే భిన్నంగా పోలిసింగ్ లో చాల మార్పులు వచ్చాయని అన్నారు. అందుకు అనుగుణంగా శిక్షణలో తర్ఫీదు పొంది వచ్చిన ట్రైనీ కానిస్టేబుళ్ల సమర్థవంతంగా ఎదుర్కోనేందుకు సిద్ధంగా వుండాలని అన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కూడా ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విధినిర్వహణలో ధైర్యంగా, నీతి నిజాయితీగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ సమయంలో అలవర్చుకున్న క్రమశిక్షణను రాబోయే రోజుల్లో కూడా అనుసరించాలని సూచించారు. అప్పగించిన భాధ్యతలు ఎలాంటి ఆరోపణలు లేకుండా సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భగం కలగకుండా ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి మంచి ప్రవర్తనను కలిగి ప్రజలకు సేవలందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%ఇ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం

**-ఫుడ్ పాయిజన్ పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలి... ఏ.ఐ.ఎస్.ఎఫ్.**

**సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి.**




రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం విజయవంతం గా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలు,ఆశ్రమ పాఠశాలలు,కేజీబీవీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ పై, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, తరచూ ఫుడ్ పాయిజన్ సమస్యను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి పట్ల ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని అన్నారు. ఇలాంటివి పునరావృతం అయితే భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సునీల్, రాజేష్,నాగరాజు లు ఉన్నారు.


# మాలల సింహగర్జన నీ జయప్రదం చేయండి

**ప్రజా జ్యోతి ఆర్సీ మధిర**




రేపు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరగబోయే మాలల సింహగర్జనకు సన్నాహ సమావేశాన్ని మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మధిర నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ నల్లపు శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సన్నాహ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశినేనిపాలెం గ్రామం నుండి మాలల సింహగర్జనకు మాలలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దేశినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు సోమా రవికాంత్ ఉపాధ్యక్షుడు మల్లెల మధు సభ్యులు బొద్దుకోల సురేష్, గుడిపుడి లక్ష్మణ్, సోమ వినోద్, వేల్పుల శివ , గొర్రముచ్చు రమేష్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ ను లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి.**

వరిగడ్డి లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ ను వెనుక నుండి లారీ ఢీకొనటంతో డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి నుండి వరిగడ్డి లోడుతో అశ్వరావుపేట వెళుతున్న ట్రాక్టర్ ను, ఖమ్మం నుండి అశ్వరావుపేట వైపు వెళుతున్న లారీ పాత సెంటర్లోని,ఇండియన్ ఆయిల్ బంక్ దగ్గర డివైడర్ కు తగిలి, ట్రాక్టర్ ఇంజన్ పెద్ద చక్రాన్ని ఢీకొనటంతో సీట్లో ఉన్న డ్రైవర్ రాచబంఢ విశ్వనాథం కు తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్ పక్కన ఉన్న బైరి హరినాథ్ కు కూడా గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో ఇంజన్ భాగం పూర్తిగా పాడైంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,దర్యాప్తు చేస్తున్నారు.

# ఏ ఏ ఓ ప్రకాశంకు ఘన సన్మానం




**కారేపల్లి, నవంబర్ 30, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలంలో ఏ ఏ ఓ గా 13 సంవత్సరాలు మండలంలో అనేక సేవలు అందజేసిన పి. ప్రకాశం శనివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా రోట్టబాకరేవు రైతు వేదికలో ప్రకాశంను పలువురు రైతులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, అడ్డగోడ ఐలయ్య, దారావత్ మంగీలాల్, బానోతుహీరా లాల్, దేగల ఉపేందర్, కొత్తూరు రామారావు, ధారావత్ బద్రి నాయక్ నేతృత్వంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, పలువురు ఏఈవోలు, నరేష్, మున్ని, ప్రమీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన పాతవి 11 వాహనాల వేలం

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన 104 వాహనాలను ఈనెల 03.12.2024న వేలం వేయునట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. స్వరాజ్ మస్తా కంపెనీ 2008 మోడల్ చెందిన 11 వాహనాలను వేలం వేస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో జరిగే వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు, లక్ష రూపాయలు డి.డి. లేదా చెక్, ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ పేరిట డిపాజిట్ చేయాలని సూచించారు వివరాలకు 9618954224 నెంబర్లో లేదా కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి తెలిపారు.

## మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల -మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన**

**-డిసెంబర్ 1న ఖమ్మం, కల్లూరు లో ప్రైవేటు కార్యక్రమాలకు హాజరు**

**-డిసెంబర్ 2న రఘునాధపాలెం మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**-డిసెంబర్ 3న ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సీసీ రోడ్డు, రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు డిసెంబర్ 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 1న ఉదయం 7-30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10-30 గంటలకు ఖమ్మం చేరుకొని చెరుకూరి గార్డెన్స్, మధ్యాహ్నం 12.00 గంటలకు కల్లూరు, రాత్రి 9.00 గంటలకు ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ప్రైవేట్ కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్ 2న ఉదయం 9-30 గంటలకు రఘునాధపాలెం మండలం శివాయిగూడెం, 10.00 గంటలకు ఉదయ్ నగర్, 10-30 గంటలకు మంచుకొండ గ్రామాలలో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. డిసెంబర్ -3న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి డివిజన్-8, వైయస్సార్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, డివిజన్-44, శ్రీరామ్ నగర్ లో రైతు బజార్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## కనులు పండుగగా శివపార్వతుల కల్యాణం



కారేపల్లి, నవంబర్ 30,ప్రజా జ్యోతి :

కార్తీకమాసం పురస్కరించుకొని శుక్రవారం రాత్రి కారేపల్లి లోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో ఎర్ర నరసింహారావు మాధవి, వీరభద్రం దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ క్రతువును నిర్వహించారు. శివుడికి అత్యంత ప్రతిపాత్రమైన కార్తీక మాసం ఆఖరి శుక్రవారం కావడంతో ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయంలో పంచామృతాలతో శివలింగానికి అభిషేకాలు చేశారు. రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా కళ్యాణ క్రతువులు నిర్వహిస్తున్న అర్చకులు ఒక్కొక్క ఘట్టాన్ని వివరిస్తూ అందులోని తాత్పర్యాన్ని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ భక్తమండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా గ్లోబల్ రెయిన్ బో పిక్నిక్









పాలేరు నవంబర్30 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ శివారులోని మామిడి తోటలో వనసమారాధన ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో వనసమారాధన నిర్వహించామన్నారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక మానసిక ఉల్లాసం కోసం, కలసిమెలసి ఉండటం ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష అనుభూతి కోసం ప్రతియేటా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. పిల్లలు ప్రదర్శించిన నృత్యాలతో ఆటపాటలతో కార్యక్రమం ఆధ్యంతం ఆనందభరితంగా ఉల్లాసంగా సాగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు పాపారావు,జహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు తీర్చాలని తహసిల్దార్ కు వినతి

కారేపల్లి, నవంబర్ 30, ప్రజా జ్యోతి:

వ్యవసాయ, ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తీర్చాలని కోరుతూ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు జీవన భృతి, ఉపాధి హామీ కార్మికులకు రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు నెలకు 2500 రూపాయలు, అదేవిధంగా మరికొన్ని సంక్షేమ పథకాలు ఇస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటు, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందించాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ప్రదర్శన, ధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ,ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు గుగులోత్ తేజ నాయక్, మండల నాయకులు వేములపల్లి వీరన్న, రావుల నాగేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వర్లు, ధారావత్ సక్రు నాయక్ ,కోయల శ్రీనివాసరావు,పులికాని సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# సమిష్టి ఉద్యమాలతో హక్కులు సాధించుకోవాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**

**-భవన నిర్మాణ కార్మికుల కష్టాలకు స్పందించిన డిప్యూటీ సీఎంకి ధన్యవాదాలు**

ప్రజా జ్యోతి మధిర



కార్మికులు సమిష్టి ఉద్యమాలు,పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని,అందుకు కార్మికులను,చైతన్యవంతం చేసే భాధ్యత సిపిఐ నాయకులు,కార్యకర్తలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు కోరారు.ఇటీవల మధిర- పరిసర గ్రామాల్లో లో ఇసుక తోలకాలు నిలిపివేయడంతో భవన నిర్మాణ కార్మిక వర్గం కుదేలైపోయింది.భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి స్పందించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు ఈనెల 28న కార్మికుల పొట్ట కొట్టొద్దని పత్రికలకు ఇచ్చిన స్టేట్మెంట్ కి స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి ఆయన చూసిన మేరకు రెవెన్యూ మైనింగ్ అధికారులు ఇసుక అమ్మకాలను ప్రారంభిస్తామని ప్రకటన చేశారు.దీంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి భవన నిర్మాణ కార్మికులు, బెజవాడ రవిబాబు శనివారం పత్రికలకు ఇచ్చిన ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రొట్టమాకు రేవు రైతు వేదికలో ఘనంగా రైతుల పండగ



**కారేపల్లి, నవంబర్ 30,ప్రజా జ్యోతి :** రైతు పండగ సమావేశం ముగింపు కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినే కార్యక్రమా న్ని శనివారంసింగరేణి మండల పరిధిలోని రొట్టమాకురేవు రైతు వేదికలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి భట్టు అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కానీ విధంగా రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం అతి తక్కువ కాలంలోనే అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాబోయేది రైతులకు సువర్ణ కాలమని, సాగునీటి ప్రాజెక్టులతో అధికంగా వ్యవసాయ విస్తీర్ణం పెంపొందించడం చేపడుతుందన్నారు. వరి, పత్తి పంటలకు 500 రూపాయల బోనస్ అందజేయడంతో పాటు పంట అమ్మిన రైతులకు కేవలం వారం రోజులలోపు నగదు రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయన్నారు. వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హిరాలాల్, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ బద్రునాయక్, రంజిత్, ఏఈఓ లు నరేష్, మహేష్, మున్ని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో ఆధునిక సిలబస్ తో విద్యాబోధన

**- ఐసిడిఎస్ ఆర్జెడి ఝూన్సీ లక్ష్మీబాయి.**





**కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో ఆధునిక సిలబస్ తో రూపొందించిన విద్యా బోధన నిర్వహిస్తున్నామని ఆర్జెడి ఝూన్సీ లక్ష్మీబాయి అన్నారు.కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణములోని 10,12, ఖాన్ ఖాన్ పేట 2, అంగన్వాడి కేంద్రాల్లో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని పర్యవేక్షణలో అంగన్వాడీ టీచర్లు రూపొందించిన కార్నర్స్ ను పరిశీలించి చిన్నారులతో సరదాగా గడిపారు.ప్రీ స్కూల్ విద్యా బోధన,కార్నర్స్, రిజిస్టర్లు పరిశీలించిన అనంతరం ఝూన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం నుంచి నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ తో రూపొందించిన ఆధునిక విద్యాబోధన జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.చిన్నపిల్లలకు అర్థమయ్యే విధంగా జంతువులు,పక్షుల పై రూపొందించిన కథలు,పొడుపు కథలతో ఆట వస్తువులతో ప్రైవేట్ ప్లే స్కూల్స్ దీటుగా క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన జరుగుతుందన్నారు.గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గర్భిణిగా గుర్తించిన దగ్గర్నుంచి అంగనవాడి కేంద్రాల్లో పేరు నమోదు చేసుకుని అందించే పోషక విలువలు కలిగిన ఆహారం,వ్యాధి నిరోధక టీకాలు,సలహాలు సూచనలు పాటించి,ప్రభుత్వ హాస్పిటల్లోనే ప్రసవాలు జరగాలన్నారు.మన సంస్కృతి,సాంప్రదాయాలు, ఆరోగ్య సూత్రాలు తెలియజేసే విధంగా సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు,అన్నప్రాసనలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడి టీచర్లు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన ఆహార పదార్థాలను తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు.వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరకుండా ఉంటాయన్నారు.అంగన్వాడి కేంద్రాల పనితీరుపై పూర్తి సంతృప్తిని వ్యక్తపరిచారు. పెనుబల్లి సెక్టార్ మీటింగ్లో టీచర్లకు యాప్ లపై తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టీచర్లు సావిత్రి,రాజకుమారి,లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నాం. ఖమ్మం జిల్లాలో 6,732 మంది వ్యక్తులు హిప్ హెచ్ఐవి పాజిటివ్ లుగా ఖమ్మం ప్రధాన ఆసుపత్రి లో ఎ.ఆర్.టి. కేంద్రంలో నమోదు చేయించుకొని ప్రతి నెల క్రమం తప్పకుండ మందులు వాడుచున్నారు. ఇందులో వేరే పెన్షన్ కాకుండా అర్హులైన 2,584 మంది ఎ.ఆర్.టి. ఆసరా పెన్షన్ పొందుతున్నారు. జిల్లాలో ప్రతి నెల కొత్తగా సుమారు 40 హెచ్.ఐ.వి. పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నవి. ఇందులో రెండు గర్భిణి స్త్రీలు కూడా ఉంటున్నారు. జిల్లాలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తులు సుమారు 2,595 మంది ఉన్నారు. ఇందులో ఫిమేల్ సెక్స్ వర్కర్స్ 1,788 స్వలింగ సంపర్కులు 727, ట్రాన్స్ జెండర్స్ 80 ఇప్పటివరకు నమోదు అయినారు. వీరి కోసం జాగృతి అనే స్వచ్ఛంద సంస్థ ఖమ్మం జిల్లాలో పనిచేస్తూ, వారి ప్రవర్తనలో మార్పు తీసుకోనిరావటానికి కృషి చేస్తున్నాయి. అదే విధంగా జిల్లాలో జనవాణి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మైగ్రేంట్స్ (వలస కార్మికులు) -15,161 గుర్తించి ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి చేయటం జరుగుతుంది. %=+% కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ గ్రామీణ ప్రాంతలలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తుల కోసం పని చేయటం జరుగుతుంది. జిల్లాలో ఐ.సి.టి.సి. కేంద్రాలు - 4, ఎఫ్ ఐ.సి.టి.సి. కేంద్రాలు - 38, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు -161, బస్తి దవాఖాన-9, ఎ.ఆర్.టి. కేంద్రాలు -1 లింక్ ఎ.ఆర్.టి. కేంద్రాలు- 2 మరియు రక్త నిధి కేంద్రాలు -10 హెచ్ఐవి నివారణ మరియు నియంత్రణ కొరకు పని చేస్తున్నాయి. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అక్టోబర్ వరకు జిల్లాలో 61,056 వ్యక్తులకు హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిర్వహించగా 285 (0.5 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించటం జరిగింది ఇందులో గర్భిణి స్త్రీలకు 17,628 హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిరహించగ 12 (0.07 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించటం జరిగింది.

# కె సి ఆర్ దీక్ష దివస్ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**కారేపల్లి, నవంబర్ 30,ప్రజా జ్యోతి:** బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ దీక్షా దివస్ సందర్భంగా మహిళలకు బి ఆర్ఎస్ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ చీరలను పంపిణీ చేశారు. సింగరేణి మండల కేంద్రం లో గల ముదిరాజ్ బజార్ గణేష్ గౌడ్స్ బజార్ నందు మహిళలకు శనివారం చీరలు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు. చీరలు పంపిణీ చేసిన గౌసుద్దీన్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీ లూల ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ అబ్దుల్లా వాహెబ్ ముతామేస్త్రి రమణ బుజ్జమ్మ అరుణ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలుగా మారిన డాక్రా మహిళలు

**కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలో కోర్లగూడెం సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో డ్వాక్రా మహిళ లే హమాలీలగా మారి వరి ధాన్యం కాంటా వెయ్యడం బస్తాలు పట్టడం లారీ కి బస్తాలు లోడు వెయ్యడం వంటి కష్టమైన పనిని సైతం అవలీలగా చేస్తున్న మహిళలు. పురుషులే ధాన్యం బస్తాలను మోసేందుకు వెనుకడుగు వేస్తున్న తరుణంలో ధాన్యం బస్తాలను అవలీలగా లోడింగ్ చేస్తూ ఆడవారు అంటే అన్ని రంగాల్లో ముందుంటామని నిరూపించారు.ఆడవారు తలచుకుంటే ఇంటి పనే కాదు,ఎంతటి కష్టమైన పనైనా చేయగలరని నిరూపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న కొర్లగూడెం డ్వాక్రా మహిళలు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):**

నూతన ఎస్సై తోట నాగరాజు ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించిన కాంగ్రెస్ నాయకు లు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇజ్జి గాని శ్రీలత కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ మండల కిసాన్ ఉపాధ్యక్షులు యలమారెడ్డి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాల్సిందే..

**ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలి**

**బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్**

**హైదరాబాద్ :** బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల సుదీర్ఘ కాలంలో రెడ్లు, కమ్మలు, వెలమలు రాజ్యమేలారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదని, పట్టించుకునే వారే లేకుండా పోయారన్నారు.

# కరకపల్లి మంగకు ఘననివాళ్లు ఆర్పించిన నాయకులు

**కారేపల్లి, నవంబర్ 30, ప్రజా జ్యోతి :**



సిపిఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి సింగరేణి మండల బాధ్యులు కారేపల్లికి చెందిన కరకపల్లి రాయమల్లు సతీమణి మంగ(బిస్మిల్లా) (60)శనివారం మృతి చెందింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంగ పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం) నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు జంటగా కలిసే వచ్చేవారన్నారు. భర్తకు చేదోడువాదోడుగా ఉండేవారన్నారు. భర్త ప్రజానాట్యమండలి కార్యక్రమాలను నిర్వహిస్తుంటే వెన్నుదన్నుగా నిలిచేవారని కొనియాడారు. మంగ మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. కరకపల్లి రాయమల్లుకు, కుమార్తె రాధ కు నాయకులు సానుభూతి తెలిపారు. నివాళ్లుఆర్పించిన వారిలో మండల నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, బాదావత్ శ్రీనివాస్, అన్నారపు కఅష్ణ, పాసిని నాగేశ్వరరావు, ముక్కా సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, షేక్ బందేలి, తొగర రమేష్, చెవుల లక్ష్మీనారాయణ, న్యాయవాధి సుడిగాలి వెంకటనరసయ్య, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, బానోత్ భారతి తదితరులు ఉన్నారు.

---

# ఘనంగా రైతు పండుగ సంబరాలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):**







తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కోర్లగూడెం గ్రామంలోని రైతు వేదికలో రైతు పండుగ సంబరాల కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొర్లగూడెం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు మార్కెట్ చైర్మన్, వ్యవసాయ శాఖ,కాంగ్రెస్ మండల నాయకులు, రైతులు పూలాబీషేకం, పుష్పాభిషేకం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రసారమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్,వ్యవసాయ శాఖ, కాంగ్రెస్ నాయకులు,రైతులతో కలిసి వీక్షించారు.కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల,రైతుల పక్షపాతి అని, ప్రకటించిన సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రజావసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుకు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నిరజా ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, మండల వ్యవసాయ శాఖ అధికారిణి రూప, ఎంపీఓ సురేష్ బాబు, సీఈవో కృష్ణారావు, మురళి,మట్టా రామకృష్ణ,ఏనుగు సత్యంబాబు, మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి,ఆల్లకుంట నరసింహారావు, తాళ్ల వెంకటేశ్వరావు,దామాల రాజు, ఎం. విజయ రావు, బైర్ల కాంతారావు, బొల్లెపోగు రవి,కిషోర్, కర్నాటి వెంకటరెడ్డి, కనకపుడి జయరాజు, కుంచాల గురవయ్య, పరిగడుపు వెంకటేశ్వర్లు, ముత్తయ్య, కార్యకర్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధి,సంక్షేమాలే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం







**-దొరల పాలన వద్దని, ప్రజాతీర్పుని గౌరవించి రైతు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.**
**-సీఎం చిత్రపటానికి పూలాభిషేకం చేసిన ఎమ్మెల్యే, నాయకులు.**
**-తెలంగాణ రాష్ట్రంలో తొలి రైతు పండుగ..ఎంఎల్ఏ.**



**సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్రంలో అసలు సిసలైన పండుగ,ఈరోజు జరుపుకోవడం ఆనందకరంగా ఉందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల రైతు వేదికలో రైతు పండుగ సంబరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోపే,రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, ఎప్పటి చరిత్ర తీసుకున్న,ఇప్పటివరకు తొలి సంవత్సరం, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఏ పార్టీకి లేదని ఆమె అన్నారు. గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ రుణమాఫీ చేయటం చేతకాక లక్ష వరకే రుణమాఫీ చేసిందని, దొరల పాలన వద్దని ప్రజలు ప్రజాపాలన కోరుకున్నందుకు,వారి కోరిక మేరకు రైతులు సుభిక్షంగా, అభివృద్ధి పథంలో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు తుమ్మల,బట్టి, పొంగులేటి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాట మీద నిలబడే ప్రభుత్వము అని, ఆనాడు మే నెలలో రాహుల్ గాంధీ పాదయాత్రలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, సోనియాగాంధీ సలహాలు ప్రకారం,మాటకు కట్టుబడి రుణమాఫీ చేసినము అన్నారు. వీళ్ళు రుణమాఫీ ఎలా చేస్తారు,అని బిజెపి టిఆర్ఎస్ పార్టీలు అవహేళన చేసినా,తట్టుకొని పట్టుదల తోటి రుణమాఫీ చేశారు. ఎలక్షన్లో ప్రజల కోరిక మేరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, సంక్షేమ పథకాలను, ఓర్వలేక కేసీఆర్ ఎలక్షన్ అప్పుడు మాత్రమే ముందుకు వస్తారని, మిగిలిన టైం మొత్తం ఫామ్ హౌస్ లో ఉంటారు అన్నారు. మిగిలిన వారు మీడియా ముందుకు వచ్చి చెత్త చదారాలు తప్ప ప్రజలకు ఉపయోగపడే మాట్లాడ లేరని, దొరల పాలన,దొరల మాటలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారి మాటలు దేనికి పనికి రాకుండా ఉన్నాయని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విధాలుగా,రైతు పండించిన ధాన్యాన్ని క్వింటాకు 2,300 రూపాయలు తోపాటు, సన్నధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. దొరల పాలనలో విధ్వంసమైన, ఆర్థిక వ్యవస్థ,అప్పులు పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని, అన్ని శాఖలలో చిన్న భిన్నంగా ఉన్న వ్యవస్థను,రేవంత్ రెడ్డి ఒక గాడిలో పెట్టి పరిపాలిస్తున్నారని,ప్రజల కోసమే రాష్ట్ర మంత్రులు కష్టపడుతున్నారని,గత ప్రభుత్వం ఎగవేసిన రైతు భరోసా 7600 కోట్లను సైతం రైతులకు అందజేశామని వారు తెలిపారు. భారతదేశంలోనే అత్యంత పంట తెలంగాణ రాష్ట్రంలో వరి పండిందని,ఎకరానికి 40 నుంచి 50 బస్తాలు రైతులు పండించారని,చివరి గింజ వరకు తెలంగాణ రాష్ట్ర కొనుగోలు చేసి వారి అకౌంట్లో నేరుగా నగదు జమ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల చిత్రపటాలకు పూలాభిషేకం చేసి, సీఎం రేవంత్ రెడ్డి లైవ్ లో మాట్లాడే విషయాలను సైతం అందరూ కూర్చొని తిలకించారు. ముందు ముందు ఇంకా ఇంకా సంక్షేమ పథకాలు అందుతాయని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీని,అందించి రాష్ట్ర మంత్రులకు,సీఎంకు గిఫ్టుగా గెలుపును అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లగుండ్ల నరసింహారావు, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ,వంగరి రాకేష్, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,గంగ్ర విజయ సారధి రెడ్డి,తోట సుజలా రాణి ,కంటే నాగలక్ష్మి,డి ఎన్ చారి,గఫార్,పింగళి సామేలు, మట్టా యువసేన సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చాపల విజయ్ కుమార్



**సత్తుపల్లి నవంబర్30 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని పాత సెంటర్లో ఓ లారీ అతివేగంగా వచ్చి, మూగజీవి అయిన గేదెను ఢీ కొట్టి ఆపకుండా వెళ్ళింది. ఆ సమయంలో అటుగా వస్తున్న గోపాలమిత్ర చాపల విజయ్ కుమార్ ఆ మూగజీవిని చూసి చలించి, వైద్యం అందించాడు. అది పూర్తిగా కోలుకున్న తర్వాత క్రేన్ సహాయంతో మోరంపూడి సత్యనారాయణ ఇంటికి పంపించాడు. ఏదైనా ఇబ్బంది ఉంటే ఫోన్ చేయండి,అని భరోసా కూడా ఇచ్చాడు. రోడ్డుమీద అటు, ఇటు పోయేవాళ్ళు కనీసం లారీని కూడా ఆపలేదు ,ఆ మూగజీవికి సహాయం చేయడానికి కూడా స్పందించలేదు, ఇతను చేసిన సహాయాన్ని పలువురు అభినందించారు.

# అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న



**-ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ**

**కల్లూరు నవంబర్ 30(ప్రజా జ్యోతి):**

కాశ్మీర మహాదేవ క్షేత్రం కల్లూరు అప్పయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం జరిగినటువంటి అన్నదాన కార్యక్రమ%శీ%లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రసాద్, చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్,ఆలయ అర్చకులు సురేష్ శర్మ,ఏఎంసీ డైరెక్టర్లు లింగనబోయిన పుల్లారావు, దొడ్డపునేని శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు,మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,కత్తి కృష్ణారెడ్డి తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,శ్రీనివాసరావు,మట్టా రామకృష్ణ గౌడ్,నల్లగట్ల పుల్లయ్య,తోట సుబ్బారావు,అప్పయ్య స్వామి భక్త బృందం,కల్లూరు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.